# శంషాబాద్ లో రోడ్డు ప్రమాదం

## బైకును ఢీకొన్న క్రేన్, ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) బైకును క్రేన్ వెనకాల నుంచి ఢీకొని బైక్ పై ఉన్న ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామానికి చెందిన నేనావత్ శంకర్, పాతలావత్ రాజు, చిట్టిబాబు ముగ్గురు హీరో హెూండా షైన్ (TS07GB 4414) బైకుపై పెద్ద తుప్పర తండా నుండి శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామ సమీపం లోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఉన్న స్ప్రింగ్ ల్యాండ్ దాబా ముందు నుండి



5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 25, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## వినియోగదారులను ఆకట్టుకునేలా

# వ్యాపారం సాగించాలి

### - శ్రీ సిల్క్ ఇండియా నూతన షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బండి రమేష్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) : వినియోగదారులను ఆకట్టుకునేలా వ్యాపారాన్ని సాగిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిల్క్ ఇండియా షోరూమ్ ప్రారంభ కార్యక్రమానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దీప ప్రజ్వలన చేసి నూతన షోరూమ్ ను ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.
వినియోగదారుల హృదయాలను ఆకట్టుకునేలా వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ లో మళ్ళీ...

## బిఆర్ఎస్ జెండా ఎగరాలి

### -మాజీ మంత్రి కేటీఆర్



# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

**కంపు కొడుతున్న శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1 వార్తకు అధికారుల స్పందన**

**మరమ్మత్తులు చేపట్టిన హెచ్ఎండబ్ల్యూఎస్ బి సిబ్బంది**

**ప్రజాజ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు**



అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1లో మూడు నాలుగు రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లి రోడ్డు మీద ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో తీవ్ర దుర్గంధం వ్యాపించి ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయంపై ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికలో కంపు కొడుతున్న శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1అనే శీర్షిక న ఈనెల 22న వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీనిపై స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి అధికారులు తమ సిబ్బందితో మరమ్మత్తులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. దీంతో కాలనీవాసులు అధికారులకు,వార్తా కథనాన్ని ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ప్రజాజ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బి.యన్ రెడ్డి డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలు మంజూరు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సి సి రోడ్ల నిర్మాణం కొరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ఐఏఎస్ మరియు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ %ూూూ% బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు పలు కాలనీలలో రోడ్ల నిర్మాణం కొరకు 3 కోట్ల 45 లక్షలు రూపాయలు మంజూరు చేయించడం చాలా సంతోషంగా ఉందని, త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది త్వరలోనే శివారు కాలనీలు అభివృద్ధి మరియు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది . అనంతరం సచివాలయ నగర్ లో 64. లక్షల రూపాయలతో సి సి రోడ్ల నిర్మాణం కొరకు సహకరించినందుకు కాలనీ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆహ్వానించడం జరిగింది సచివాలయ నగర్ కాలనీ అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు 64. లక్షల రూపాయలు మంజూరు చేయించినందుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కూర్మారావు, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు బసవయ్య, ప్రధాన కార్యదర్శి నరసరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంత్, కాలనీ సభ్యులు గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, రవికుమార్, సూర్యనారాయణ, హరీష్, శ్రీధర్ కుమార్, యాదయ్య, రవికుమార్, నరసింహారెడ్డి, చందు, జనార్దన్ రావు, హరగోపాల్, విజయ్ ఫణి రాజ్, సీతారాం శాస్త్రి, సుధీర్ కుమార్, విజయలక్ష్మి మరియు నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

# పలు కాలనీలలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కొత్తపేట డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ నందు ఎల్. బి. నగర్ శాసనసభ్యులు . దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలు సమస్యల మీద పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దానిలో భాగంగా గతంలో మీరు మంజూరు చేసిన మంచినీటి సదుపాయం మరవలేము అని అన్నారు. ప్రస్తుతం మా యొక్క కాలనీ నందు ఆరు అంతర్గత రోడ్లు ఉన్నాయని అందులో రెండు రోడ్లలో మాత్రమే డ్రైన్స్ సదుపాయాలు ఉన్నాయని కావున మిగిలిన రోడ్ల నందు నూతన డ్రైన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్ని చోట్ల అదనపు స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. మరియు ఇట్టి కాలనీ ఓపెన్ జోన్లో ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాకు రెసిడెన్షియల్ జోన్ లోకి మార్చాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ఓపెన్ జోన్ విషయంలో గతంలో సంబంధించిన మంత్రి తో మాట్లాడడం జరిగింది అని గుర్తు చేశారు. ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దు అని అన్నారు. అలాగే నూతన డ్రైన్స్ మరియు స్తంభాల గురించి అధికారులచే మాట్లాడి పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన రోడ్లు వేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, ఇటికల యాదగిరి, యాసిన్, జోగు నాగేష్, అనిల్, బాలాజీ , కరుణాకర్, శ్రీనివాస్, కాలనీవాసులు శ్రీనివాస్ యాదవ్, రాకేశ్ సతీశ్, శేఖం", దీపక్, రాజేష్, సాయి, అరుణ్, శివ, రసూల్, వెంకటేష్ గుప్తా, నాగేశ్వరరావు, రమేష్, రాజు , శ్రీనివాస్, యాదయ్య, ఉదయ్, హుస్సేన్, మరియమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని తహసిల్దార్ కు వినతి

**మేడ్చల్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** మేడ్చల్ పట్టణంలోని రెండు ఎకరాల 29 గంటల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుందని సిపిఎం పార్టీ మేడ్చల్ మండలం నాయకులు అన్నారు. బుధవారం మేడ్చల్ బస్ డిపో నుండి కిష్టాపూర్ వెళ్లే దారిలో సర్వేనెంబర్ 145లో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాలని తహసిల్దార్ కార్యాలయంలో సిపిఎం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.. మేడ్చల్ పట్టణ పరిధిలోని సర్వేనెంబర్ 145 లో ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి అమాయకులకు విక్రయించి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ స్థలాన్ని అధికారులు సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని తహసిల్దార్ కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. గత ఎమ్మార్వో హయాంలో ఇట్టి ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలం అని రెండు బోర్డులు పాతగా అందులో ప్రస్తుతం ఒకటే మిగిలి ఉందని నరేష్ మీడియాతో తెలిపారు.



కార్యక్రమంలో సిపిఎం పార్టీ మెడిసిన్ మండల నాయకులు కొమురయ్య, నర్సింగ్ రావు, పూజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సీజన్ కోసం బాష్ క్రిస్ప్‌మాక్స్ ఎయిర్ ఫ్రైయర్‌ల విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** గృహోపకరణాలలో ప్రపంచ అగ్రగామి అయిన బి. ఎస్. హెచ్ హౌస్‌గెరాటే జి. ఎం. బి. హచ్ అనుబంధ సంస్థ అయిన బి. ఎస్. హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పండుగ సీజన్ కోసం బాష్ క్రిస్ప్‌మాక్స్ ఎయిర్ ఫ్రైయర్‌లను ప్రారంభిస్తూ ఎయిర్ ఫ్రైయర్ విభాగంలోకి తన ప్రవేశాన్ని ప్రకటించినట్లు బి. ఎస్. హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ఎండీ, సీఈఓ సైఫ్ ఖాన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సీరీ 2(4 లీ), సీరీ 6(7. 2లీ) వేరియంట్లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. జర్మన్ ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని భారతదేశ ఆహార సంస్కృతిపై లోతైన అవగాహనతో కలిపి బాష్ క్రిస్ప్‌మాక్స్‌ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. క్రిస్ప్‌మాక్స్ అనేది కేవలం ఎయిర్ ఫ్రైయరే కాదని, ఇది ఒక మల్టీఫంక్షనల్ కిచెన్ పవర్‌హౌస్ అన్నారు. ఇది ఎయిర్ ఫ్రై, బేక్, రోస్ట్, బ్రాయిల్, గ్రిల్, బేకన్‌తో సహా ఆరు ప్రీసెట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు.

# బతుకమ్మ సంబురాలకు బయలు దేరి వెళ్లిన బోయినపల్లి మహిళలు



**సికింద్రాబాద్. కంటోన్మెంట్ . సెప్టెంబర్. 24 ( ప్రజా జ్యోతి ).** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి, విశ్వవ్యాప్తం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యం లో బుధవారం నెక్లస్ రోడ్ లో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు నిర్వహించారు ఈ వేడుకలలో పాల్గోవడానికి కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, కంటోంమ్నెట్ బోర్డు ఆరవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ ల అద్వర్యం లో బోయినపల్లి ను మహిళలు పెద్ద సంఖ్యలో బయలుదేరివెళ్లారు . ఈ కార్యకమం కోసం మహిళలకు ప్రత్య క బసుల తోపాటు అన్ని ఏర్పాటు చేసినట్లు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమం లో అంబికా , రాధా పద్మ. లక్ష్మి , వాణి , సరోజ , తదిరులు పాల్గున్నారు

# చామకూర భద్రారెడ్డి జన్మదినాన ఫలాల పంపిణీ



**మేడ్చల్, సెప్టెంబర్ 24(ప్రజజ్యోతి):** ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటూ సేవచేస్తున్న మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ భద్రారెడ్డి కి మున్ముందు మరింత సేవ చేసేలా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నా నని మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు. బుధవారం డాక్టర్ భద్రారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ మల్లారెడ్డి హాస్పిటల్ పేరు మీద పేద ప్రజలకు ఎంతోమందికి ఉచిత వైద్యం అందిన భద్రారెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటునా ్ననన్నారు. ఎప్పుడు సేవ భావంతో, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం, నరసింహ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా వేడుకల కు ఏర్పాట్లు..

## బోయినపల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్న కంటోంమ్నెట్ బోర్డు సిబంది..



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ . సెప్టెంబర్. 24 . (ప్రజా జ్యోతి ).** బతుకమ్మ, దసరా పండుగలకు భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాల కల్పన వంటి ఏర్పాట్లపై కంటోన్మెంట్ బోర్డు అధికారులు దృష్టి సారించారు. పండు గలు ఘనంగా నిర్వహి ంచడానికి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల భాగస్వామ్యం అధికంగా ఉండే ఈ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చూడాలని కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అధికారులకు విజ్ఞప్తి చేసారు ఈ మేరకు బుధవారం కంటోంమ్నెట్ బోర్డు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు ఈ సందర్భంగా అధికారుల కు జంపన ప్రతాప్



## ఘనంగా ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు





**సికింద్రాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**సికింద్రాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ 41వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అధికారులు,సిబ్బంది సికింద్రాబాద్ లో బుధవారం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పచ్చదనం,పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి సిబ్బంది సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ఆర్ పి ఎఫ్ కార్యాలయంలో మొక్కలు నాటి,అంకితభావం,సేవ చేసినందుకు రిటైర్డ్ ఉద్యోగులను శాలువాలు,పండ్ల బుట్టలతో సత్కరించారు.కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరచడం, పరికరాలను నిర్వహించడం ,బ్యారక్‌ల నిర్వహణను నిర్ధారించడంలో పాల్గొన్నారు .అపరిచితుల నుండి ఆహారాన్ని నివారించడం,ప్రయాణాల సమయంలో సురక్షితంగా ఉండటం వంటి చిట్కాలు ప్రయాణికులకు వివరించారు.మహిళల కోచ్‌లలో భద్రతా అవగాహన కల్పించి,రైల్వే టోల్-ఫ్రీ నంబర్ 139గురించి ప్రయాణీకులకు సమాచారం తెలియ జేశారు.విస్తృత ప్రేక్షకులను చేరుకోవడానికి మెగాఫోన్‌ల ద్వారా భద్రతా సందేశాలను ప్రసారం చేస్తూ ప్లాట్‌ఫారం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్ పి ఎఫ్ సిఐ బిఎస్ సరస్వత్,ఎస్ఐ లు ఎం వెంకట రెడ్డి,బి సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

## కనకదుర్గా దేవి ఆలయములో కూచిపూడి నృత్యప్రదర్శన

### -ప్రముఖ నృత్య గురువు షణ్ముఖి చిన్నారి కోస్గి సాన్వి ముదిరాజ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**ల్లగండ్ల హుడా లేఅవుట్ పరిధిలోని కూచిపూడి నృత్య అకాడమీ వారు బిహెచ్ఎల్ టౌన్‌షిప్‌లో శ్రీ కనకదుర్గ దేవి ఆలయం ఆధ్వర్యంలో ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ప్రముఖ నృత్య గురువు షణ్ముఖి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ నృత్య ప్రదర్శనలో చిన్నారులు ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో కోస్గి సాన్వి ముదిరాజ్ ,కోస్గి వేదాంకిత ముదిరాజ్ , జాహ్నవి ముదిరాజ్, ది సాన్వి, అనగా, పూర్ణ చంద్రిక, కియారా, దీక్ష, తన్వి తదితర బాలనర్తకులు సాంప్రదాయ కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చారు.సంప్రదాయ నృత్య కసరత్తులు,అద్భుతమైన భావ వ్యక్తీకరణ లతో చిన్నారులు తమ ప్రతిభను చాటుకొని అభినందనలు అందుకున్నారు.అమ్మవారి సన్నిధిలో జరిగిన ఈ నృత్య ప్రదర్శనకు స్థానిక భక్తులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్న నృత్య కళాకారులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు.గురువు షణ్ముఖి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ నృత్యాలు యువతలో కళాసంపదను నిలబెడతాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులు వెలువడేలా కృషి చేస్తామని వారు తెలిపారు.



# తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను తొలగించాలని

### - ముక్త మహబూబ్ పేట్ గ్రామస్తుల పిర్యాదు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మియాపూర్ అధికారులను తప్పుదారి పట్టించి తప్పుడు పత్రాలతో అనుమతులు పొంది ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను తొలగించాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోనీ మక్తా మహబూబ్ పేట్ గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సతీష్ అనే వ్యక్తి అక్రమంగా బోర్ వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారం చేస్తున్నాడని, దీంతో గ్రామంలో మిగతా వారి ఇండ్లలోని బోర్లు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై గతంలో స్థానిక ఎమ్మార్వో కు పిర్యాదు చేయగా అధికారులు వచ్చి ప్లాంట్ ను సీజ్ చేసి మళ్ళీ ప్రారంభించవద్దని హెచ్చరించారు. కానీ కొన్ని రోజుల్లోనే అధికారుల్ని మ్యానేజ్ చేసుకొని అనుమతులు తెచ్చుకొని తిరిగి ప్లాంట్ ను కొనసాగిస్తుండడం తో గ్రామం లోని బోర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. నిబంధనల ప్రకారం బోర్ కు ప్లాంట్ కు 200 మీటర్ల దూరం ఉండాలి కానీ 25,35 మీటర్ల దూరం లోనే వాటర్ ప్లాంట్ ఉందని, ప్లాంట్ యజమాని ఇంటి పక్క వారిని కలుపుకొని అడ్డదారిలో ప్లాంట్ ఏర్పాటు చేశాడని, దాన్ని వెంటనే తొలగించాలని కోరారు. లేదంటే గ్రామస్తులందరం ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సార రవీందర్, గుండె గణేష్ ముదిరాజ్, పి. శ్రీనివాస్ గౌడ్, సారా రాము, సారా కృష్ణ,గంగారం నర్సింగరావు, జె శ్రీనివాస్ తదితరులున్నారు.

# పండుగకు ఊళ్ళకు వెళ్లే ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలి

### దొంగతనాలు అరికట్టాలంటే అప్రమత్తతే ముఖ్యం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
దసరా పండుగ సమీపిస్తున్నందున వేలాదిమంది నగరంలో ఉద్యోగ,వ్యాపార,చదువుల నిమిత్తం నివసించే స్థానిక ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లే సన్నాహాల్లో ఉంటారు.ఇదే అదునుగా బావించే దొంగలకు కూడా సమయం అనుకూలంగా మారుతుందని కారా?నా ఎసిపి రమేష్ పేర్కొన్నారు.నగరంలో ఖాళీగా ఉండే దొంగలు తమ పన్నాగాలు పన్ని దోపిడీలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎసిపి సూచించారు.భద్రత విషయంలో చిన్న నిర్లక్ష్యమే పెద్ద నష్టాలకు దారి తీసిన ఎన్నో సందర్భాలు ఉన్నాయని,అందుకే ప్రతి కుటుంబం తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వాహనాల తాళాలు తీసుకెల్లాలని,అదేవిదంగా వాహనాలకు సెంట్రల్ లాక్ లు వాడాలని,ఇళ్లకు తలుపులు గట్టిగా బిగించి వెళ్లాలని,ఎ సిరకం తాళాలను వాడితే దొంగలకు సులభంగా పగలగొట్టే అవకాశముంటుందని హెచ్చరించారు.తాళం కనపడకుండా కర్టెన్లను ఉపయోగించాలని కోరారు.

**ప్రజలు పాటించవలసిన ముఖ్య సూచనలు.**

పండుగ కోసం ఊరికి వెళ్లే ముందు నగదు,బంగారు ఆభరణాలు,విలువైన వస్తువులను ఇంట్లో వదిలిపెట్టి వెళ్ళొద్దని,వీలైనంత వరకు బ్యాంకు లాకర్లలో లేదా విశ్వసనీయమైన ప్రదేశాలలో భద్రపరచాలని,బీరువా తాళం చెవులు ఇంట్లోనే దాచిపెట్టడం,బట్టల క్రింద ఉంచడం వంటి పద్ధతులను పూర్తిగా మానేయాలని సూచించారు. పాలు పోసే వారికి ముందే చెప్పి పత్రికలు,పాల సాచెట్లు ఇంటి ముందు పేరుకుపోకుండా చూడాలి,లేకపోతే దొంగలకు ఇల్లు ఖాళీగా ఉన్నట్లు సంకేతం అర్థం అవుతుందని,ఊరికి వెళ్తున్న సమాచారం విశ్వసనీయమైన బంధువులు, స్నేహితులు తెలియజేయడంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా సమాచారం ఇవ్వడం మంచిదని సూచించారు. అపార్ట్ మెంట్లలో భద్రతా సిబ్బంది ఉన్నట్లైతే వచ్చే కొత్త వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేసేలా వారికి సూచించాలి. మీ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగల కుట్రలు అరికట్టవచ్చు.సొంత ఇళ్లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని వీక్షించేలా సౌకర్యం కల్పించుకోవాలి.

**వ్యక్తిగత భద్రత సూచనలు.**

మహిళలు బయటకు వెళ్లేటప్పుడు మెడలో ధరించిన బంగారు ఆభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలి.వీలైతే చీర కొంగుతో కప్పుకోవాలి,ప్రయాణాల్లో అపరిచితులు ఇచ్చే తినుబండారాలు తీసుకోకూడదు. ఇంటి ముందు చెప్పులు ఉంచడం,బయట గేటుకు లోపల నుంచి తాళం వేయడం,ముందు గదిలో లైట్ వేసి ఉంచడం వంటి చిన్నచిన్న ఆలోచనలు కూడా భద్రతకు ఉపయోగపడతాయి.విలువైన వస్తువులు ఉన్న బ్యాగులను ఎప్పుడు దగ్గర ఉంచుకోవాలి,కొత్తగా పరిచయమయ్యే వ్యక్తులు,డెలివరీ బాయ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా ,అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే 100 లేదా 112,8712660200 నార్త్ జోన్ కంట్రోల్ రూం నంబర్లకు సమాచారమివ్వవచ్చని తెలిపారు.అంతేకాకుండా వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించడానికి కూడా ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

**ప్రజలు సహకరించాలి.**

పోలీసుల కృషి ఒక్కటే ఉంటే సరిపోదని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి.ప్రతి ఒక్కరు తమ ఇళ్ల భద్రతపై దృష్టి సారిస్తే దొంగలకు అవకాశమే ఉండదని ఎసిపి ఆశాభావం వ్యక్తం చేసారు.దసరా పండుగ ఆనందంగా,ఎలాంటి అవాంతరాలు లేకుండా జరుపుకునేందుకు ప్రజల సహకారం ఎంతో కీలకమని ఎసిపి కోరారు.

# కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటా

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**
కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ ఇండస్ట్రీ ఏరియాలో "సిరిని ఫార్మా కెమికల్స్ లిమిటెడ్" కంపెనీలో గోపి బాబు అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాడు. కొన్ని అనివార్య కారణాలవల్లసిరి ఫార్మా కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో విధులకు వెళ్లడం మానేశాడు. గోపి బాబు అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ డబ్బులు రూ. 1,05,000("ఒక్కలక్ష అయిదు వేల")రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా గోపి బాబు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన కార్మికుడు గోపి బాబు తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి గోపి బాబుకు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు "ఒక్క లక్ష అయిదు వేల" రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు గోపి బాబు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విధానాన్ని మేళవించేందుకు ఒప్పందం

## - డాక్టర్ కల్పన, హెఓడి, గైనకాలజీ సమర్పించిన పరిశోధనా పత్రానికి డా.యస్ కె ఘూయి బండారి అవార్డు



**మేడ్చల్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** వైద్య పరిశోధన,విద్యా రంగంలో పేరెన్నిక కలిగిన మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మేడ్చల్ వారు సాంప్రదాయ, భారతీయ వైద్య విజ్ఞాన రంగాలలో ఖ్యాతి గడించిన సనాతన జీవన్ ట్రస్టు, చీరాలలు కలసి పని చేయాలని నిర్ణయించాయని తదనాగుణంగా రెండు సంస్థలు ఆధునిక వైద్య పరిశోధనలలో సాంప్రదాయ, భారతీయ వైద్య విజ్ఞానాన్ని జోడించడం తద్వారా సంపూర్ణమైన ఆరోగ్య విధానాల రూపకల్పనకు కృషి చేస్తాయి. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందం ఏంఓయూపై రెండు సంస్థలు సంతకాలు చేశాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొపెసర్ కె. శివరామకృష్ణ, ప్రెసిడెంట్. మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థ వారు మాట్లాడుతూ.. ఈ ఒప్పందం క్రింద మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య పరిశోదనతో పాటూ ఆధునిక అల్లోపతి వైద్యాన్ని అందించడంలో ఉన్న తమ అనుభవాన్ని సనాతన జీవన్ ట్రస్టు వారికి సాంప్రదాయ వైద్య పరిశోధనలు అలాగే సాంప్రదాయ వైద్యాన్ని అందించడంలో ఉన్న అనుభవాన్ని మేళవించి సంపూర్ణమైన ఆరోగ్య విధానాలను రూపొందించడానికి వీలుగా కలసి పని చేయడమే కాకుండా ప్రత్యేకమైన పరశోధనలు నిర్వహిస్తాయని వెల్లడించారు. తద్వారా అల్లోపతి, సాంప్రదాయ వైద్య విధానాలలోని మంచి పద్దతులను గుర్తించి వాటిని అవసరమైన రీతిలో అవసరమైన రోగులకు అందించడానికి వీలు కలిపించే దిశగా రెండు సంస్థలు కదలుతాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె శివరామకృష్ణ, ప్రెసిడెంట్, మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారితో పాటూ మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆప్ మెడికల్ సైన్సెస్ యాజమాన్య ప్రతినిథులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తో పాటూ సనాతన జీవన్ ట్రస్టు, చీరాలకు చెందిన యాజమాన్య ప్రతినిథులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్. కల్పన, హెఓడి, గైనకాలజీ విభాగం సమర్పించిన పరిశోధనా పత్రానికి డా. యస్ కె ఘూయి బండారి అవార్డు అందజేశారని తెలిపారు. అబ్ స్ట్రిక్స్ మరియు గైనకాలజీ లో వ్యాధి నివారణ అన్న అంశంలో గ్రామీణ ప్రాంతాలలో నివసించే మహిళలు సర్వికల్ (గర్భాశయ) క్యాన్సర్ ను గుర్తించడానికి అవసరమైన పాప్ స్మియర్ పరీక్ష కోసం ఇంటి వద్దనే స్వాబ్ సాంపిల్ ను తీసుకోవడం యొక్క ఆమోదయోగ్యత మరియు సాధ్యాసాధ్యాలపై అందించిన పరిశోధనా పత్రానికి డా. కల్పన, హెఓడి, గైనకాలజీ విభాగం, మెడిసిటీ ఇన్సిస్టిట్యూట్ ఆప్ మెడికల్ సైన్సెస్ వారు ప్రఖ్యాత డా. యస్ కె ఘూయి బండారి అవార్డు అందుకొన్నారు. ప్రఖ్యాత రాయల్ కాలేజ్ ఆప్ అబ్ స్ట్రీషియన్స్ మరియు గైనకాలజిస్టు (ఆర్ సిఓజి) వారి ఆల్ ఇండియా కో ఆర్డినేషన్ కమిటి (ఏఐసీసీ) వారు నిర్వహించే 38 వ ఏఐసీసీ, ఆర్సిఓజి వార్షిక సదస్సు లో డా. కల్పన ప్రవేశ పెట్టిన ఈ పరిశోధనా పత్రానికి ఈ అవార్డు లభించింది. ఈ పరిశోదనా పత్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఇంటి వద్దనే చేయించుకొనే పరీక్షల నాణ్యత, వాటి వినియోగం, ఆ పరీక్షా శ్యాంపిల్ ఖచ్చితత్వం లాంటి పలు విషయాలను డా. కల్పన సోదోహారణంగా వివరించారు.

# డా. దాసరి నారాయణరావు స్మారక ప్రతిభ అవార్డు అందుకున్న దరువు అంజన్న

## కళ మరియు సాంస్కృతిక,సామాజిక సేవా రంగాలలో సేవలందించిన వారికి ఇచ్చే అవార్డు.

## గత 30 సంవత్సరాలుగా కళ, సామాజిక సేవా రంగాలలో సేవలందిస్తున్న దరువు అంజన్న.




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, అత్యంత ఆహ్లాదభరితంగా జరిగింది, ఈ సందర్భంగా ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ఆలూరి విల్సన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళా మరియు సాంస్కృతిక సేవా రంగాలలో సేవలందించిన వారికి ఈ అవార్డును ఇస్తామని ఈ అవార్డు చాలా ప్రతిష్టాత్మకమైనదని అన్నారు, 2025 గాను గత 30 సంవత్సరాలుగా సాంస్కృతిక సామాజిక సేవా రంగాలలో విశిష్టమైన సేవలందిస్తూ తెలంగాణ ఉద్యమకారుడిగా, సామాజిక సేవకుడిగా పేరొందిన ప్రముఖ వాగ్గేయ కారుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు చింతకుంట మాణిక్ రావు మాట్లాడుతూ దరువు అంజన్న సామాజిక సాహిత్య సాంస్కృతిక రంగాలలో ఎనలేని సేవలు అందించాడని ఆయనకు ఈ అవార్డు దక్కడం సమంజసం అని సంతోషం వ్యక్తం చేశారు, సంస్థ ప్రధాన కార్యదర్శి ఇందిరా మాట్లాడుతూ దరువు అంజన్న సాంస్కృతిక సేవ కొనియాడలేనిదని అందుకే సినీ రంగంలో ఎనలేని సేవలందించిన డాక్టర్ దాసరి నారాయణరావు అవార్డును ఇవ్వడం జరిగిందని అన్నారు, విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీశైల పుణ్యక్షేత్ర అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నరాల నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారు కళల పట్ల ఇంత శ్రద్ధ చూపడం విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, ప్రముఖ గాయని ప్రసన్న ఆరోహి మాట్లాడుతూ దరువు అంజన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడిగా గొప్ప పాత్ర పోషిస్తున్నాడని అణగారిన కళాకారులకు దారి చూపిస్తున్నాడని వారిలో నిగూఢమైన కళను ప్రోత్సహిస్తున్నాడని కొనియాడారు. అవార్డు అందుకున్న దరువు అంజన్న మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ దాసరి నారాయణరావు పేరిట అందిస్తున్న ఈ అవార్డు ఇవ్వడం నాపై ఇంకా బాధ్యతలు పెంచిందని సాంస్కృతిక సేవ రంగాలలో ఇంకా ఉత్సాహంతో పని చేస్తానని కళాకారులకు తోడుగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి శాఖ తరపున వెనుకబడ్డ కళాకారులు అందరిని ఆదరించేలా కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా నన్ను గుర్తించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.




# ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సింహ పూరి కాలనీ విజయచౌక్ నందు ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ.... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహజ ఆహారానికి ఉన్న ప్రాధాన్యత ఎంతో గొప్పది. నేటి వేగవంతమైన జీవనశైలిలో మనం తీసుకునే ఆహార పదార్థాలు రసాయనాలతో కలిసిపోతూ ఆరోగ్యానికి హానికరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యకరమైన సహజ ఆహార పదార్థాలు అందించడానికి ఇలాంటి నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా సహజ ఆహార వినియోగం పెరగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవి అమ్మవారిని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించాలి

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**దుర్గామాత శరన్నవరాత్రి తొమ్మిది రోజులు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలో మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి పూజ, హెూమం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, తీగల కృష్ణారావు, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తా: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**132 – జీడిమెట్ల డివిజన్ "వీజీ కమ్యూనిటీ" వాసుల ఆహ్వానం మేరకు ఈరోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ "వీజీ విల్లాస్" ను సందర్శించారు. ఈ సందర్భంగా దండమూడి కామన్ నుంచి మెయిన్ కామన్ నుంచి వీజీ విల్లాస్ వైపు వచ్చే ప్రధాన రహదారి గుంటలమయంగా మారిందని తద్వారా వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని వీజీ విల్లాస్ వాసులు ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రోడ్లు గుంతలమయంగా మారిందని, సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగపడే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, వర్షపు నీరు నిల్వఉండకుండా చర్యలు చేపడుతామని తెలియజేశారు. అనంతరం "వీజీ విల్లాస్" కొత్తగా ఎన్నికైన కార్యాలయ నిర్వాహకులు జగన్, మోహన్ రెడ్డి (ఛైర్మన్),బిజు (వైస్ చైర్మన్), రాజశేఖర్ రెడ్డి (జాయింట్ సెక్రటరీ), రవీందర్ రావు (కోశాధికారి) వామన్ రావు (డైరెక్టర్) లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజీ విల్లాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ బి లో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గొన్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ బి లో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో లికెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని భక్తులకు వడ్డించారు.. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో రఘు రెడ్డి, గుమస్తా మధుస ాదన్, దేవరాజ్, బాలకృష్ణ, వెంకట్, నరసింహ, రాజేష్, మురళీకృష్ణ, ప్రవీణ్, మోటే శ్రీని వాస్ యాదవ్, రమేష్ మంజులకర్, రాకేష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గంజాయి తరలిస్తున్న నిందితుడి అరెస్టు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి గార్డెన్ వద్ద బుధవారం అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు బోయినపల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం నాగపూర్ నుండి హైదరాబాద్ కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారే విశ్వసనీయ సమాచారం మేరకు యాదవ్ పార్కింగ్, మల్లారెడ్డి గార్డెన్ లేన్ వద్ద తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో నల్ల ప్యాకెట్ తీసుకెళ్తున్న ఒక వ్యక్తిని అడ్డగించి తనిఖీ చేయగా బేగంపేట రసూల్ పురాకు చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ సల్మాన్ గా గుర్తించామని, అతని వద్ద 220గ్రాముల గంజాయి, 2 చిల్లంలు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న గంజాయిని నిందితుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

## శ్రీ సిల్క్ ఇండియా నూతన బట్టల షాపు ను ప్రారంభించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేబిహెచ్బి కాలనీ 1వ రోడ్డులో శ్రీ సిల్క్ నూతన బట్టల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి యాజమాన్యం రాజు, రవీంద్ర, మల్లికార్జున ఆహ్వానంమేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై బట్టల షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దుకాణ యాజమాన్యం ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తెలంగాణ బతుకమ్మ...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని ఓల్డ్ బోయినపల్లి 119డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ట్యాంక్ బండ్ సమీపంలో పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్పల్లి119డివిజన్ నుండి సుమారు 200 మంది మహిళలు, నాయకులు కార్యకర్తలు బతుకమ్మ సంబరాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ హరినాథ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, మహిళా అధ్యక్షురాలు లలిత, దుర్గా, సంతోషి, దేవి, పద్మలత, రాజ కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ అధికారుల అవగాహన



**మేడ్చల్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక అధికారులు బుధవారం మోక్ డ్రిల్ నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులకు అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో చేయాల్సిన, చేయకూడని విశాలపై అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాద సమయంలో కంగారు పడకుండా నెమ్మదిగా మంటలను ఎలా అదుపు చేయాలో కళాశాల విద్యార్థులకు అధికారులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి, అన్ని మాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి ఎక్స్‌పెరియన్స్ జోన్ ప్రారంభించిన సైబర్ పవర్

**బంజారాహిల్స్, సెప్టెంబర్24(ప్రజాజ్యోతి) :** ఉత్తర అమెరికా యొక్క నంబర్ 1 గేమింగ్ పిసి తయారీదారు సైబర్ పవర్ పిసి, విశాల్ పెరిఫెరల్స్ లో తన మొట్టమొదటి ఎక్స్ పీరియన్స్ జోన్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గేమర్ లు, స్ట్రీమర్ లు, కంటెంట్ సృష్టికర్తలు మరియు పిసి ఔత్సాహికులు అధిక పనితీరు గల హార్డ్ వేర్ తో నిజమైన హ్యాండ్ ఆన్ టైమ్ ను పొందగల ఉచిత, ఓపెన్-టు-ఆల్ హబ్ ను సృష్టించిందన్నారు. ఈ చొరవ సైబర్ పవర్ పిసి ఇండియా మరియు విశాల్ పెరిఫెరల్స్ మధ్య దీర్ఘకాలిక అనుబంధానికి నాంది పలికిందన్నారు. భారతదేశం యొక్క పిసి-గేమింగ్ పర్యావరణ వ్యవస్థను గ్రౌండ్ అప్ నుండి నిర్మించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను విస్తరిస్తుంది. ఎక్స్ పీరియన్స్ జోన్ అధిక-పనితీరు గల సైబర్ పవర్ పిసి గేమింగ్ మరియు సృష్టికర్త పిసిలతో అమర్చబడి ఉంది. సాధారణ రిటైల్ డిస్ప్లే మాదిరిగా కాకుండా, ఇది నిజ-ప్రపంచ ఆట స్థలంగా రూపొందించబడిందన్నారు. గేమర్ లు పబ్ జి పిసి, వాల్హోరెంట్, కౌంటర్ స్ట్రైక్, కాల్ అఫ్ డ్యూటీ, నీడ్ ఫర్ స్పీడ్, గ్రాండ్ థెఫ్ట్ ఆటో మరియు మైక్రోసాఫ్ట్ ఫ్లైట్ సిమ్యులేటర్ తో సహా ప్రసిద్ధ ఎస్పోర్ట్స్ మరియు ఏ ఏ ఏ శీర్షికలను అన్వేషించవచ్చు. సృష్టికర్తలు అడోబ్ ప్రీమియర్ ప్రో, ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, బ్లెండర్ మరియు స్కెచ్ అప్ వంటి పరిశ్రమ-ప్రామాణిక సాధనాలను ప్రయత్నించవచ్చు. చాలా మంది మొబైల్ గేమర్ లకు, రిగ్ లో పెట్టుబడి పెట్టే ముందు పిసి గేమింగ్ ఎలా ఉంటుందో



భావించడానికి ఈ స్థలం వారి మొదటి అవకాశాన్ని అందిస్తుంది, ఉత్సుకత మరియు కొనుగోలు మధ్య అంతరాన్ని తగ్గిస్తుందన్నారు.

## వినియోగదారులను ఆకట్టుకునేలా వ్యాపారం సాగించాలి

**- శ్రీ సిల్క్ ఇండియా నూతన షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బండి రమేష్**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** వినియోగదారులను ఆకట్టుకునేలా వ్యాపారాన్ని సాగిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిల్క్ ఇండియా షోరూమ్ ప్రారంభ కార్యక్రమానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దీప ప్రజ్వలన చేసి నూతన షోరూమ్ ను ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల హృదయాలను ఆకట్టుకునేలా వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చౌద్దరి గూడ మండల కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంభరాలు

**- రంగారెడ్డి జిల్లా బీసీ సేన జిల్లా మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి పేట జయ శ్రీకాంత్ చౌదర్ గూడా మండల అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ**

**- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్**



**షాబాద్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండల కేంద్రంలో బీసీ సేన జిల్లా మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి పేట జయ శ్రీకాంత్, మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల బీసీ సేన మహిళలు భారీ ఎత్తున పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు ఇందులో భాగంగా తమ ప్రతిభ చూపిన వారికి మూడు బహుమతులను ఎంపిక చేసి జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ చేతుల మీదుగా ప్రధాన ఉత్సవం చేశారు బతుకమ్మ తయారు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతిని కాపాడుకోవడంలో బతుకమ్మ ఉత్సవాలు ఒక భాగం అన్నారు అదేవిధంగా మహిళలు ఎంత పెద్ద మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు మహిళలను బీసీ సేన కుటుంబ సభ్యులందరినీ అభినందించారు మరియు మొదటి బహుమతి ముస్తిపల్లి గ్రామ మహిళలు గెలుపొందగ రెండోవ బహుమతి జిల్లేడు మహిళలు మూడవ బహుమతి చౌదర్గూడ మహిళలు దక్కించుకోవడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన ప్రతి ఒక్కరికీ ప్రోచహిక బహుమతి ఇవడం ప్రతి మహిళ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో భాగంగా వారి వంతు ప్రోచహని అందించిన యువకులు పొట్టి శ్రీనివాస్ %చీ=×% మరియు బెక్యం శశిధర్ జిల్లేడు ను అధ్యక్షుడు అభినందించారు ఈ కార్యక్రమంలో బీసీ సేన నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి కార్యదర్శి చంద్రశేఖర్ కొందుర్గ్ మండల అధ్యక్షులు రమేష్ అధ్యక్షురాలు అనిత గౌడ్ షాబాద్ మండల్ ఉపాధ్యక్షులు వీరంపల్లి బాలరాజ్ చౌదరా గూడ మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సౌజన్య ప్రచార కార్యదర్శి ఏలూరు వసంత కార్యదర్శి మమత షాద్నగర్ మునిసిపాలిటీ టౌన్ ఉపాధ్యక్షురాలు బాలమణి చౌదర్గూడ గ్రామ అధ్యక్షులు పూర్ర రాజు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ చెన్నా బాలరాజ్ మరియు పద్మారం గ్రామ పెద్దలు రఘురాములు గౌడ్



# రాజేంద్రనగర్ లో మళ్ళీ బిఆర్ఎస్ జెండా ఎగరాలి - మాజీ మంత్రి కేటీఆర్

### - కేటీఆర్ సమక్షంలో బిజెపి నుండి బిఆర్ఎస్ లో చేరిన కొలన్ ప్రదీప్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ లో మళ్ళీ బిఆర్ఎస్ జెండా ఎగరాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కు చెందిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ నెంబర్, బిజెపి నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొలన్ ప్రదీప్ రెడ్డికి కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన ఓ కామిని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీదే హవా అన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో అందరూ కలిసికట్టుగా ఉండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా ఉందని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మోహన్ రావు, నాయకులు మంచర్ల శ్రీనివాస్, హనుమంతు, రాజేందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న కందుకూరులో జరిగే టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభ విజయవంతం చేయాలి

### జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు
### రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు గోపాల్





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభ ఈనెల 26వ తేదీన కందుకూరులోని శుభం గార్డెన్ లో జరుగుతున్నదని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, బుచ్చన్న తెలిపారు. ఈ మహాసభకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం శంషాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఫెడరేషన్ మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. మహాసభలో జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా , అక్రిడిటేషన్ కార్డులు తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. దీంతోపాటు రంగారెడ్డి జిల్లా టీ డబ్ల్యూ జే ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందన్నారు. సంఘ సభ్యులు , ఆసక్తి ఉన్న జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు కలాల్ సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్,డివిజన్ సలహాదారు కోళ్ల యాదయ్య, పి. మాధవ చారి, పి విక్రమ్ కుమార్, పి. యాదగిరి, ఆర్. జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్ , సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్

### హైదరాబాద్ వ్యాప్తంగా ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాల నిర్వహణ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మహిళలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందుబాటులో ఉండేలా చూసుకోవటంతో పాటు అవగాహన పెంచటంపై దృష్టి సారిస్తూ భారతదేశం అంతటా మహిళలు- పిల్లల ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో 'స్వస్త్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్‌పీఏ)'ను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రారంభించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని సీజీహెచ్‌ఎస్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో వరుస ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లోని సీజీహెచ్‌ఎస్ ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో సీనియర్ సీఎంఓ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిభిరాన్ని నిర్వహించారు. ఉచిత ఆరోగ్య పరీక్షలతో పాటు రొమ్ము- గర్భాశయ క్యాన్సర్లపై కౌన్సెలింగ్ కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి జొన్నాదుల మాట్లాడుతూ.. క్యాన్సర్ చికిత్సను సమర్థవంతంగా అందించాలంటే ముందస్తుగా దానిని గుర్తించటం చాలా కీలకం. ఇలాంటి శిబిరాలు.. నివారణ సంరక్షణను అందించడమే కాకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవటానికి ఉన్న ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతాయి" అని అన్నారు. కవాడిగూడ సీజీఓ టవర్స్‌లో ఆరోగ్య, స్వచ్ఛతా శిబిరం ఈ కార్యక్రమానికి హాజరైన పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్.. కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న 'స్వచ్ఛోత్సవ్' అనే మరో ముఖ్యమైన కార్యక్రమం గురించి మాట్లాడారు. మంచి ఆరోగ్యం- మంచి పర్యావరణానికి మధ్యనున్న అంతర్లీన సంబంధాన్ని చెప్పారు. 'పునర్వినియోగం - పునరుత్పత్తి - తగ్గించటం( రీయూజ్- రీసైకిల్- రెడ్యూస్) ' అనే మంత్రాన్ని అందరూ పాటించాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటాన్ని ప్రోత్సహించేలా కార్యక్రమంలో పాల్గొన్న వారికి జనపనార సంచులను పంపిణీ చేశారు. బేగంపేటలోని సీజీహెచ్‌ఎస్ ఆరోగ్య సంరక్షణ కేంద్రం-4.. మహిళల కోసం కాలేయ వ్యాధుల పరీక్ష శిబిరాన్ని నిర్వహించింది. నివారణ, ముందస్తు వ్యాధి గుర్తింపు అనే లక్ష్యాలతో చేపట్టిన ఈ ఆరోగ్య పరీక్షల్లో దాదాపు 100 మంది పాల్గొన్నారు. దీనితో పాటు ఆయుష్ వైద్యుల సహకారంతో సీజీహెచ్‌ఎస్ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ డాక్టర్ రోహిణి ప్రతాబన్ మార్గదర్శకత్వంలో ఔషధ మొక్కల ప్రయోజనాలపై అవగాహన కల్పి ంచటం తో పాటు వాటి పంపి ణీ కార్యక్ర మాన్ని నిర్వ హిం చారు. బేగ ంపేటలోని సీజీహెచ్‌ఎస్‌లో ఆరోగ్య శి బి ర ం ప్ర జ ల క ు సాధికారత కల్పించాలనే దాం ్శనికతకు అనుగు ంగా 2025 సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.. స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రారభించారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి మహిళా ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరీక్షలు అందించాలనే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు.






# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

### - చేవెళ్లలో మణికంఠ బేక్స్, కేక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య






**చేవెళ్ల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వాకులు గౌండ్ల శివకుమార్, బి ప్రదీప్ లు నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ బేక్స్, కేక్స్ ను బుధవారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత వ్యాపార రంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృధా చేసుకోవద్దని యువతకు సూచించారు. స్థానిక వ్యాపారాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. వినియోగదారులను ఆకర్షించేలా నాణ్యమైన పదార్థాలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు,దామరగిద్ద మాజీ సర్పంచులు వెంకటేశం గుప్తా, మధుసూదన్ గుప్తా, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు గౌండ్ల వెంకటయ్య, సత్తయ్య, శ్రీనివాస్, మహేందర్, సత్యనారాయణ దుర్గాప్రసాద్, రాజు, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, న్యాయవాది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం...

# రేగడి చిలకమర్రి గ్రామస్తులకు తీరిన కరెంటు కష్టాలు

### ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నూతన విద్యుత్ పనులకు శ్రీకారం
### ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు





**షాబాద్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం. గ్రామస్తులకు తీరిన కరెంటు కష్టాలు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం రేగడి చిలుక మర్రి గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించినటువంటి వసతులు ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకర్ స్వయంగా మూడు నియంత్రికలు,పది విద్యుత్ స్తంభాలుఏబీ స్విచ్లు, విద్యుత్ సరాఫరకు సంబంధించిన పూర్తిస్థాయి వసతులను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూబీ విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు, రైతులకు నూతన విద్యుత్ వసతుల రూపకల్పనతో ఉపశమనం లభించిందని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ చొరవతో పూర్తిస్థాయిలో సమస్యలు వైదొలగాయని అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాసేవకుడు ఎమ్మెల్యే శంకర్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మన బతుకమ్మ 2025 పూర్తి వీడియో పాట విడుదల:

### - తెలంగాణ గ్రాండ్ ఫ్లవర్ ఫెస్టివల్ తెరపై చిత్రీకరించబడింది

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమర్పించిన మన బతుకమ్మ 2025 పూర్తి పాట వీడియో అధికారికంగా విడుదలైంది, ఇది సంగీతం మరియు దృశ్యాల ద్వారా పండుగ యొక్క సాంస్కృతిక ఉత్సాహాన్ని జీవం పోస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇచ్చిన ఈ చొరవ, ప్రపంచంలోని పూల పండుగలలో అత్యంత చారిత్రక వారసత్వాలలో ఒకటైన బతుకమ్మ పండుగ యొక్క గొప్పతనాన్ని దృశ్యమానంగా సంగ్రహించడానికి అంకితమైన ప్రయత్నం. పువ్వుల నుండి ప్రేరణ పొందిన లయబద్ధమైన బీట్స్ నుండి మహిళలు ఐక్యంగా జరుపుకునే రంగుల దృశ్యాలు వరకు, గీతం బతుకమ్మ యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుంది. ఈ వీడియో ఇప్పటికే ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేసింది, వారు దీనిని తెలంగాణ సంస్కృతి యొక్క కళాఖండం ప్రతి ఇంటి ఈ సీజన్‌తో జరుపుకునే పాట అని అభివర్ణించారు. సాంప్రదాయ నృత్యరూపకల్పన, ఉత్తేజకరమైన సాహిత్యం మరియు సినిమాటిక్ విజువల్స్‌ను మిళితం చేయడం ద్వారా, మన బతుకమ్మ 2025 కేవలం ఒక పండుగ గీతం కంటే ఎక్కువగా మారింది. ఇది మహిళల గౌరవాన్ని గౌరవించే, సమాజ బంధాలను బలోపేతం చేసే మరియు తెలంగాణ యొక్క అత్యంత ప్రసిద్ధ పండుగ వారసత్వాన్ని జరుపుకునే సాంస్కృతిక నివాళి.

# శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో జ్ఞాన సరస్వతి మాత

### భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాలు



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో జ్ఞాన సరస్వతి అమ్మవారు మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. నంది వనపర్తిలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతి దేవాలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడవరోజు జ్ఞాన సరస్వతి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చి పూజలు గైకొన్నారు. నంది నాద క్షేత్రం చుట్టూ ఉన్న పరిసర గ్రామాలతో పాటు నగరం నుంచి దాదాపు 200 మంది మాతృమూర్తులు అమ్మవారికి పూజాభిషేకాలు నిర్వహించారు. సామూహిక లలిత సహస్రనామ పారాయణం, అన్నపూజా కార్యక్రమం, కుంకుమార్చన, అఖండ హారతి నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తజన సందోహానికి అన్నప్రసాద వితరణ, తీర్థప్రసాదాలను అందజేశారు.

# శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో అన్నపూర్ణ అమ్మవారి దర్శనము



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో మూడవ రోజైన నేడు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ అన్నపూర్ణా దేవిగా అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారుభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు. రేపు నాలుగవ రోజు అయిన రోజున శ్రీ కాత్యాయిని దేవిగా అలంకారములో దర్శనమివ్వనున్నారు అని అన్నారు

# పిజెటిఎయు - ఎన్ఐపిహెచ్ఎం సంయుక్తంగా పీజీ డిప్లమా కోర్స్

### - పిజెటిఎయు - ఎన్ఐపిహెచ్ఎం అవగాహన ఒప్పందం





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్ తో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలోని వైస్ ఛాన్సలర్ చాంబర్ లో జరిగిన సమావేశంలో పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎన్ఐపిఎచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ లు పరస్పరం అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు సంయుక్తంగా ఒక ఏడాది కాల పరిమితి కలిగిన పీజీ డిప్లమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ కోర్స్ ను పంటల ఆరోగ్య యజమాన్యంలో నైపుణ్యాభివృద్ధి తో కూడిన అంశాలతో ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా రూపొందించి ప్రారంభిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ ఒప్పందం జరగడం చాలా శుభ పరిణామమని అని జానయ్య అభివర్ణించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాల వల్ల రైతులు, విద్యార్థులు, బోధన సిబ్బందికి అత్యంత ప్రయోజనం కలుగుతుందని ఆయనన్నారు. తమ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా పేరుగాంచిన కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలతో కూడా ఒప్పందం కుదుర్చుకొందని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, గ్రామీణ యువతకు ఒక నెల, మూడు నెలల వ్యవధితో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నట్లు జానయ్య వివరించారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి గ్రామీణ యువతను సిద్ధం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి కల్పించి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు అందించే విధంగా ఈ స్వల్పకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు. పిజెటిఎయుతో కలిసి నిర్వహించనున్న సంయుక్త పిజి డిప్లమా కోర్సులో అనువర్తిత అంశాలకి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎన్ఐపిఎచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ తెలిపారు. సాగులో రైతుల ఎదుర్కొంటున్న అధునాతన సవాళ్ళకి పరిష్కారాల్ని ఈ కోర్సు చూపుతుందని ఆయన తెలిపారు. కోర్సు చివరలో మూడు నెలలు ఇంటర్న్ షిప్ కల్పించడం ద్వారా డిప్లొమా కోర్స్ చేసే అభ్యర్థులకీ పరిశ్రమల్లో పనిచేసే అవకాశాలు లభిస్తాయని తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. గత రెండేళ్లలో ఈ కోర్సు పూర్తి చేసుకున్న అందరికీ ఉద్యోగ అవకాశాలు లభించాయని హనుమాన్ సింగ్ వివరించారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పిజెటిఎయు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, ఎన్ఐపిఎచ్ఎం రిజిస్ట్రార్ కుర్రా శ్రీనివాస్, విశ్వవిద్యాలయం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే శంషాబాద్ అభివృద్ధి
### -రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి
### శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పార్టీలో చేరిన నాయకులతో కలిసి విలేకరుల సమావేశం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ కి చెందిన బిజెపి యువ నాయకులు కొలను ప్రదీప్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆయనతో కలిసి బుధవారం శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ భయపడుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి గోర పరాభవం తప్పదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ కాలయాపన చేస్తూ స్థానిక సంస్థలు ఎన్నికలను వాయిదా వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి కేటీఆర్ వల్లే అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ గుర్తుతో గెలిచి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి కాంగ్రెస్ పార్టీలో తన సొంత ప్రయోజనాల కొరకు చేరారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మురళీధర్ రెడ్డి, దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్రావు నాయకులు సత్యనారాయణ గౌడ్, గౌస్ పాషా, హనుమంతు, మంచర్ల శ్రీనివాస్, కొనముల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, దీపా మల్లేష్, రాజేందర్, పరంధాములు, వెంకట్ రెడ్డి, గుంటి చరణ్, యుగేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కేశవులు, మహేష్ యాదవ్, శ్రీశైలం, శ్రీకాంత్, కిషోర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ లో రోడ్డు ప్రమాదం

### బైకును ఢీకొన్న క్రేన్, ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** బైకును క్రేన్ వెనకాల నుంచి ఢీకొని బైక్ పై ఉన్న ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామానికి చెందిన నేనావత్ శంకర్, పాతలావత్ రాజు, చిట్టిబాబు ముగ్గురు హీరో హోండా షైన్ (%ూ 07 +దీ% 4414) బైకుపై పెద్ద తుప్పర తండా నుండి శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామ సమీపం లోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఉన్న స్ప్రింగ్ ల్యాండ్ దాబా ముందు నుండి పాలమాకుల వైపు వెళుతుండగా శంషాబాద్ వైపు నుండి పాలమాకుల వైపు వస్తున్నటువంటి క్రేన్ (%ూ 08 జీఎ% 6853) వాహనం అతివేగంగా వచ్చి ముందు వెళుతున్న బైకును ఒక్కసారిగా ఢీకొనడంతో బైకుపై నుండి చిట్టిబాబు (38) రోడ్డుపై పడి తీవ్ర గాయాలతో తలకు బలమైన గాయం పై అక్కడికక్కడే మృతి చెందాడు, బైక్ పై ఉన్న మరో వ్యక్తి పాతులావత్ రాజుకు కూడా తీవ్ర గాయాలు కావడంతో శంషాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. ఈ ప్రమాదానికి కారకుడైన క్రేన్ డ్రైవర్ వినోద్ ఆర్కే యాదవ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.



# వ్యాపారులతో ఎంపీ ఈటల రాజేందర్ ముఖాముఖి

## ప్రజా సమస్యల పరిష్కారం నా ప్రాధాన్యం
## జీఎస్టీ తగ్గింపు పేద ప్రజలకు ఉపశమనం
## నీటి సమస్యపై అధికారులను నిలదీసిన ఈటెల రాజేందర్





**మేడ్చల్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**: ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు నేరుగా వినడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం నా బాధ్యత అని మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలు కాకుండా పనితో నిరూపించడమే నా ధ్యేయమని, జీఎస్టీ తగ్గింపు వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. అదే సమయంలో మేడ్చల్ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను నేను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్ మేడ్చల్ పట్టణంలో పర్యటించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ఆయన పట్టణంలోని మొబైల్ షాపులు, బైక్ షోరూములను సందర్శించారు. వ్యాపారులు, ప్రజలతో నేరుగా మాట్లాడి జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన మార్పుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రం తీసుకున్న జి. ఎస్. టి తగ్గింపు నిర్ణయం పేదలకు, మధ్యతరగతికి నిజమైన ఉపశమనం ఇస్తుందని ధరలు తగ్గితే దీనితో వినియోగదారులపై భారం తగ్గుతుందన్నారు. వ్యాపారాలు కూడా వృద్ధి చెందుతాయని ఇది దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. దుకాణదారులను స్వయంగా కలిసిన ఈటల రాజేందర్, జి. ఎస్. టి తగ్గింపు వల్ల మీ వ్యాపారంలో మార్పులు ఎలా ఉన్నాయి? ప్రజల స్పందన ఎలా ఉంది? అని ఆరా తీశారు. దీనికి పలువురు వ్యాపారులు, "ధరలు తగ్గడంతో కస్టమర్ల నుంచి మంచి స్పందన వస్తుంది, అమ్మకాలు మెరుగుపడ్డాయి " అని సమాధానమిచ్చారు. ప్రజలతో ఇలాగే మమేకం కావడం స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

**నీటి ఎద్దడి సమస్యపై తక్షణ స్పందన**

ఈ పర్యటనలో స్థానిక మహిళలు మేడ్చల్ పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఈటల, మేడ్చల్ ప్రజలకు తాగునీరు అందకపోవడం చాలా బాధాకరం. ఇది మౌలిక హక్కు. ఈ నిర్లక్ష్యం సహించలేము. వెంటనే సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలి" అంటూ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రజల సమస్యపై ఎంపీ వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ఈటల రాజేందర్ నాయకత్వ శైలిని ప్రతిబింబించింది. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి క్షణాల్లో కదలడం ఆయన ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిందని మేడ్చల్ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పట్లోల్ల విక్రమ్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకులు లక్ష్మరెడ్డి, పాతూరి సుధాకర్ రెడ్డి, భట్టు నాగేశ్వర్ రావు, మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మురళీధర్ గుప్త, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు జకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, పెంజర్ల మల్లేష్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శి దోసడి రామచంద్ర రెడ్డి, మేడ్చల్ బిజెపి నాయకులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, లవంగ శ్రీకాంత్, హేమలత రెడ్డి, తోట అనిత, సాకరబోయిన వెంకటేష్ ముదిరాజ్, మామిళ్ళ నర్సింగ్ రావు, రాగం అర్జున్, బొజ్జ రాఘవ రెడ్డి, అవినాష్ చారి, మహేష్ గౌలికర్, జకట బాబు రాజు, ఈశ్వర్ కురుమ, బాబు గౌడ్, చేరవుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, థాత్రిక లక్ష్మణ్ వంజరి, చీర్ల సత్యనారాయణ, డి. సాయి, థాత్రిక నిఖిల్ వంజరి, రతన్ రాథోడ్, కిస్టాపూర్ అర్జున్, ఎల్లంపేట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలి

## -మహేశ్వరం నుండి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు
## - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరిన
## - జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ



**మహేశ్వరం, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆధ్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. వారికి జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ..జాగృతి బలోపే తానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు. కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్ కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అమ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు.

# దసరా సెలవు రోజుల్లోనూ తరగతులు నిర్వహణ

## నిబంధనలు పాటించని మేధా మోంటెస్సోరి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి.
## ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో బహిష్కరణ, నిరసన

**మొయినాబాద్: సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )**మొయినాబాద్ మండల కేంద్రంలోని దసరా సెలవుల రోజులు తరగతులు నిర్వహణ. మేధా మాంటిస్సోరి పాఠశాలపై చర్యలు తీసుకోవాలలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సెలవు క్లాసులు బోధిస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న పాఠశాలలపై చెరువులు తీసుకోవాలని అధికారులను కోరారు, లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ ,విఘ్నేష్ , నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు,




# పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గౌరవించాలి

- మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష
- సిబ్బందికి దసరా కానుకగా నూతన వస్త్రాల బహుకరణ



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని కొనసాగుతున్న కార్యక్రమాల్లో భాగంగా దసరా పండుగ నేపథ్యంలో దసరా కానుకగా యాచారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం మాజీ ఎంపీపీ మాట్లాడారు. పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం మలిన వ్యర్థాలతో సహవాసం చేస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్న కార్మికుల సేవలు గుర్తించదగినవన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించే కార్మికుల శ్రమను, కృషిని గౌరవించడం గౌరవప్రదంగా భావిస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులంతా తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా ఎప్పటికప్పుడు నిర్వర్తించాలని కోరారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి ఉపసర్పంచ్ గొల్లపల్లి లలితా జంగయ్య గౌడ్, మాజి వార్డ్ సభ్యులు బూతరాజు నాగరాజు బిజెపి సీనియర్ నాయకులు నారిమల్ల రమేష్, పాండు చారీ తదితరులు ఉన్నారు.

# దసరా బతుకమ్మ పండుగ కానుకగా చీరల పంపిణీ

## పారిశుధ్య కార్మికులకు ఉచితంగా చీరల పంపిణీ చేసిన యెన్కెపల్లి బిజెపి అధ్యక్షులు ముదిగొండ ప్రభాకర్ యాదవ్



**మొయినాబాద్ : సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )**
దసరా బతుకమ్మ పండుగకు సొంత డబ్బులతో చీరలు పంపిణీ చేసిన ముదిగొండ ప్రభాకర్ యాదవ్, బుధవారం ఉదయం మొయినాబాద్ మున్సిపాలిటీ లో యెన్కెపల్లి వార్డులో పూరపాలక సంఘం లో పనిచేసే పారిశ్రామిక కార్మికులకు ఉచితంగా చీరల పంపిణీ చేసిన వార్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, మరియు యెన్కెపల్లి బిజెపి అధ్యక్షులు ముదిగొండ ప్రభాకర్ యాదవ్,సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికులకు ఒక్కరోజు సెలవు లేకుండా శ్రమించి కష్టపడి గ్రామాన్ని శుభ్రం చేసి మన దగ్గరకు ఎలాంటి రోగాలు వ్యాప్తి చెందకుండా వారు పడే కష్టం వర్ణనతితం అని అలాంటి వారిని గౌరవించి వారికి దుస్తులు పంపిణి చేయడం ఆనందంగా ఉందని ముదిగొండ ప్రభాకర్ యాదవ్ సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ మాధవి, బిల్ కలెక్టర్ రంజిత్ కుమార్, వాటర్ మెన్ కుమ్మరి శ్రీనివాస్, బిజెపి నాయకులు న్యాలటి వెంకటేష్, చాకలి సువన్,పారిశుధ్య, కార్మికులు ఉన్నారు,

# మొయినాబాద్ మున్సిపల్ కార్మికులకు జి ఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె. రుద్రకుమార్, అల్లి దేవేందర్



**మొయినాబాద్: సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్య ంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ ఏర్పడి దాదాపు 9 నెలలు గడుస్తున్న కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లో మొయినాబాద్ మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు కార్మికులకు మున్సిపల్ చట్టాల ప్రకారం వేతనాలు, యూనిఫార్మ్, గుర్తింపు కార్డులు తదితర బెనిఫిట్స్ అన్ని కల్పించాలని లేనిపక్షంలో విధులు బహిష్కరించి నిరవధికంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సి హెచ్ ప్రవీణ్ కుమార్ సిఐటియు ట్రాన్స్ పోర్ట్ యూనియన్ అజీజ్ నగర్ అధ్యక్షులు డప్పు మహేందర్, సిఐటియు నాయకులు మేకల అశోక్ నాగేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్ సురేష్ కొమ్ము కృష్ణ జగన్ ఏసు నరసింహా వెంకటేష్ ప్రమీల కృష్ణవేణి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు,

## వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి నుండి వెళ్లిపోయిన గృహిణి,బాలుడు





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ఇంట్లో చెప్పకుండా ఓ గృహిణి, బాలుడు ఇంటి నుండి బయటకి వెళ్ళిపోయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్వారకామయి నగర్ కాలనీకి చెందిన పరిసన్న బోయిన భవాని(34) అనే గృహిణి ఈనెల 22న తన భర్తతో గొడవ పెట్టుకొని పిల్లలను వదిలిపెట్టి ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయింది, అన్ని చోట్ల వెతికిన ఫలితం లేకపోవడంతో ఆమె భర్త పరిసన బోయిన విద్యాసాగర్ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. మరో సంఘటనలో ద్వారకామయి నగర్ కు చెందిన కర్జాలి అశోక్ రెడ్డి చిన్న కుమారుడు క్రాంతిక్ రెడ్డి(13) నిజామాబాద్ జిల్లా బోధన్ లోని హాస్టల్లో ఉంటూ అక్కడే 8వ తరగతి విద్యను అభ్యసిస్తూ ఐదు రోజుల క్రితం దసరా పండగ సెలవులకు తల్లిదండ్రుల వద్దకు రావడం జరిగింది. ఈనెల 23న సాయంత్రం ఆరు గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు. తల్లిదండ్రులు బంధువుల ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో పరిచయస్తుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో బాలుడి తండ్రి ఫిర్యాదు చేయడం జరిగింది. పై రెండు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపారు.

## తుంకుంట లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**శామీర్ పేట్, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి)** మహిళలందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎమ్. ఎన్. ఆర్ జ్యోతి అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ను గ్రామాలు ,పట్టణాలలో మహిళలు , ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు. మహిళలు సాంప్రదాయంగా, పూలతో అలంకరించిన బతుక మ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారన్నారు. ప్రతి గ్రామ,పట్టణాలలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సాహంతో ఆడుతూ పాటలతో పూజిస్తారనీ, ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక గుర్తుగా నిలుస్తుందని కమిషనర్ అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి, ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, పురపాలక సంఘం మహిళా సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్ లు, తెలంగాణ కళాజాతి బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసుదేవ్ కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

**- పేదలకు అందుబాటులో మహాదేవ్ సేవా ట్రస్ట్**
**- సాంఘిక, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం**
**చైర్మన్ రామారావు, ఎండి నాగేశ్వరరావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు వారి మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి మహాదేవ్ సేవా ట్రస్ట్ సేవలను గుర్తించి ఆహ్వానించారు. చైర్మన్ రామారావు, ఎండి నాగేశ్వరావు మాట్లాడుతూ ట్రస్ట్ వారు చేసే సేవలకు తమ సహాయ సహకారాలు కూడా ఉంటాయని తెలిపారు. ట్రస్టు సభ్యులు ముందుగా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కోఆపరేటివ్ సొసైటీ వారు వార్షికోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు హర్షం వ్యక్తం చేశారు. సొసైటీ వారు కూడా మధ్యతరగతి పేదలకు అందుబాటులో ఉండాలని వాళ్లకు మేలు చేసే రకంగా ఉండాలని, సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని వారు కోరారు. అనంతరం ట్రస్టు సభ్యులు సొసైటీ చైర్మన్ , ఎండికి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానించి




జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, రవికాంత్ రెడ్డి, మాధవరావు , హరి కున్నత్, లక్ష్మి పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**జర్నలిస్టుల జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలి**
**జర్నలిస్టుల సమస్యల కోసం కదం తొక్కాలి**
**జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి తెలియచేద్దాం**
**టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా**
**టిడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి కుర్వ సురేందర్**





**మహేశ్వరం, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)**
కందుకూరులో జరిగే టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా, కార్యదర్శి కుర్వ సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం శుభం కన్వెన్షన్ హాల్లో జరిగే రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల మూడవ మహాసభ ను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లాలో అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం ఉందని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిస్టులు జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తడక నరసింహ సురేందర్ కోరారు.

# ప్రధాన నరేంద్ర మోడీ కృషితో భారత్ కు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

**-చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి**
**జీఎస్టీ తగ్గించడంతో కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు**
**ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**
**పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ప్రధాన నరేంద్ర మోడీ కృషితో భారత్ కు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలపై పన్ను భారం పడకుండా జిఎస్టి తగ్గించడంతో తగ్గింపు బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పన్ను భారం తగ్గించడంతో సామాన్యులకు లబ్ధి చేకూరిందో వివరించడంలో భాగంగా పాదయాత్ర చేస్తూ దుకాణాలో కిరాణా షాప్, జిఎస్టి తగ్గించడంతో చేకూరిన ప్రయోజనాలను షాపు ఓనర్స్ కి అవగాహన కల్పిస్తూ వివరించారు. వ్యాపార యజమాన్యాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ధైర్యం చూసి మూ డేళ్ళ జీఎస్టీ పై అధ్యయనం చేసి పేదలకు ధరలు అందుబాటులో ఉండేలా చేశారు అని పేర్కొన్నారు. ఒకప్పుడు సెల్ ఫోన్లు ఏసీలు కార్లు ఏవి కావాలన్నా ఇతర దేశాల నుంచి తెచ్చుకునే వాళ్ళం... మోడీ వచ్చిన తర్వాత మన యువశక్తి మేధా సంపత్తులను వినియోగించుకుని మేకిన్ ఇండియా – మేడ్ ఇన్ ఇండియా అని నినాదానికి పరిమితం కాకుండా ఇక్కడే అన్ని వస్తువులు తయారు చేసే విధంగా మార్చారన్నారు. 11 ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నాలుగో ఆర్థిక వ్యవస్థగా వచ్చింది అన్నారు. ఇది మూడో వ ఆర్థిక వ్యవస్థగా వ్యవస్థగా ఎదగాలని మోడీ కలలు కంటున్నారని అన్నారు. మనమందరం కూడా తోడ్పాటు అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,నాయకులు జోగి రవి, రావుల భాస్కర్, బుచ్చి రెడ్డి, కొమురయ్య,సంతు గౌడ్, అడిగే జనార్ధన్, తలారి చిన్నా, శ్రీకాంత్ రెడ్డి,అడికే మహేందర్, అడికే రాజు,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి, అంజమ్మ, వినయ్ రెడ్డి, మజర్,ప్రభుదాస్, వెంకట రమణ గుప్తా, శంకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహా రెడ్డి, గోపాల్ నాయక్,హనుమంత్ రెడ్డి కుర్మయ్య, షకీల్, సచిన్,శివ, ఉత్తం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**బండ్లగూడ జాగర్ కిస్మత్పూర్ లో దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని రాచంద్రునికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లో దుర్గామాతకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా పండగ అంటేనే బతుకమ్మ పండుగ మొదట గుర్తొస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేక పండగ గుర్తింపు పొందన్నారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొంటారన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రీలత సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల స్మృత్యర్థం క్రికెట్ టోర్నమెంట్

**మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి**

**చింతపట్లలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించాలి**

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తమ గ్రామంలో నుంచి తాము కూడా నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కీలక పాత్ర పోషించామని మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం చింతపట్లలో దసరా నేపథ్యంలో మాజీ సర్పంచ్ తెలంగాణ అమరవీరుల స్మృత్యర్థం అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. టోర్నమెంట్ కు మాజీ సర్పంచ్ ఆర్థిక సహకారం అందజేశారు. టోర్నమెంటులో ప్రథమ విజేతకు రూ. 20వేలు, ద్వితీయ విజేతకు రూ. 10 వేలు ప్రకటించారు. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో ఉద్యమంలో ఎంతోమంది అమరవీరులు తమ అసువులు కోల్పోయారని నాటి వారి త్యాగాలను స్మరించుకుంటూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచనగా పరిగణిస్తున్నామని అన్నారు. క్రీడాకారుల్ని విజయతీరాలకు చేరువ చేసేవి నిరంతర సాధన, పట్టుదల అన్నారు. వారం రోజులు జరిగే టోర్నమెంటులో క్రీడాకారులు క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం నిర్వాహకులు మాజీ సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహ్మద్ ఇబ్రహీం, జహంగీర్, నరేష్, రమేష్, మహ్మద్ సాబేర్, మచ్చ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

**కంపు కొడుతున్న శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1 వార్తకు అధికారుల స్పందన**

**మరమ్మత్తులు చేపట్టిన హెచ్ఎండబ్ల్యూఎస్ బి సిబ్బంది**

**ప్రజాజ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు**




ప్రజాజ్యోతి
22 Sep 2025 - Page 1
కంపు కొడుతున్న శుభోదయ కాలనీ
రోడ్ నెంబర్ -1
ముక్కు మూసుకొని రాకపోకలు కొనసాగిస్తున్న కాలనీవాసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1లో మూడు నాలుగు రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లి రోడ్డు మీద ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో తీవ్ర దుర్గంధం వ్యాపించి ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయంపై ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికలో కంపు కొడుతున్న శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1అనే శీర్షిక న ఈనెల 22న వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీనిపై స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్%డ%ఎస్ బి అధికారులు తమ సిబ్బందితో మరమ్మత్తులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. దీంతో కాలనీవాసులు అధికారులకు, వార్తా కథనాన్ని ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ప్రజాజ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న టిపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్రెడ్డి





**మహేశ్వరం, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో మామిడి పల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్, మంకాల భాస్కర్, కుమ్మరి చెన్నయ్య, బాను ప్రసాద్, ఇసంపల్లి రాజు, అదిల్ల రజినీకాంత్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ జే.రవి నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండోవ రోజు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయ సన్నిధిలో గాయత్రీ దేవి అలంకరణ దర్శనమిచ్చారు. నవరాత్రుల సందర్భంగా హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ జే. రవి నాయక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ప్రజలందరి సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఈఓ మోహన్ రావ్, జూనియర్ అసిస్టెంట్ కాశీ, కలిసి హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ జే. రవి నాయక్ కి సన్మానం చేయడం జరిగింది.

## ఎన్టీఆర్ నగర్ లోని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో దేవి నవరాత్రుల సందర్భంగా ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్, బోయ కిషన్, యాదగిరి తోపాటు జిల్లా గణేష్ నేత పాల్గొని అమ్మవారి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారి వివిధ రూపాలకు పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలవడం ఈ పూజా కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని, లోకాలనేలే భవాని మాత కృప మన అందరిపైన ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సందీప్, నాగరాజు, మల్లేష్, సాయి, రాజు, శ్రీను, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**దోమ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి ) :** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు జగనమ్మ బుధవారము దోమ మండలం మోత్కూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాలింతలు గర్భిణులు చిన్నారులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. అదే విధంగా బతుకమ్మ వేడుక ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు సువర్ణ,మైబమ్మ,కిష్టమ్మ దేవి,కవిత ఆయాలు మంజుల బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న కొత్లాపూర్ ఎల్లమ్మను దర్శించుకోనున్న మాజీ ఎమ్మెల్యే



**తాండూరు సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :–** ఈనెల 26న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువుతీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను దర్శించుకోనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మండలంలోని సంగేమ్ కలాన్ గ్రామములో పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసే సమావేశానికి హాజరు అవుతారని చెప్పారు . ఇట్టి కార్యక్రములో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం సహాయనిధి



**యాలాల్ (సెప్టెంబర్ 24) ప్రజా జ్యోతి** నిరుపేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి రాజేందర్ రెడ్డి అన్నారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాలాల్ గ్రామానికి చెందిన అచ్చుకుంట్ల మల్లమ్మ అనారోగ్యంతో ఆసుపత్రి పాల్ కావడం వలన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 66 వేల రూపాయలను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందించినట్లు తెలిపారు అదే విధంగా యాలాల మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు 93 వేల రూపాయలు సహాయని అందించడం జరిగిందని ఉన్నారు ఈ విధంగా నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు అనారోగ్యం పాలైన వారికి ఆర్థిక సాయం అందించడంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగోనె శీను ఎం రాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య నాయకులు బుర్నపురి నర్సింలు శంకరం లాలు తదితరులు పాల్గొన్నారు

# చెరువులో పడి వ్యక్తి మృతి



**బషీరాబాద్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి**చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామానికి చెందిన లింగంపల్లి శానప్ప, తండ్రి శామప్ప, వయసు 52 సంవత్సరాలు,వృతి కూలిగత 20 సంవత్సరాల క్రితం లింగంపల్లి గ్రామం, సేడం తాలూకా, కర్ణాటక రాష్ట్రం నుంచి బ్రతుకుతెరువు నిమిత్తం బషీరాబాద్ మండలంలోని మంతట్టి గ్రామానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ తన భార్య పిల్లలతో స్థిరపడ్డాడు. 23 నాడు అదే గ్రామానికి చెందిన అబూషేర్ అనే వ్యక్తి యొక్క అంత్యక్రియలకి కోసం శానప్ప వెళ్ళినాడు, తిరిగి వస్తుండగా సాయంత్రం 06:00 గంటల సమయంలో మద్యం తాగిన మైకంలో మంతట్టి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కి ఎదురుగా ఉన్నటువంటి పిన్ చెరువులోకి స్నానం చేయడా నికి దిగినాడు, తిరిగి బయటికి రాలేదు, ఈ విషయం తెలుసుకున్న మృతుడు శానప్ప భార్య లింగంపల్లి లక్ష్మి తన కుటుంబ సభ్యులతోపాటు పిన్ చెరువు దగ్గరకు వెళ్లి వెతకగా శానప్ప ఆచూకీ లభించలేదు, చీకటి పడటంతో ఇంటికి వెళ్లిపోయి తిరిగి మరుసటి రోజు ఉదయం నుండి గజ ఈతగాళ్లు సహాయంతో వెతకగా మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయా కి శానప్ప యొక్క శవం ఆ చెరువులో దొరికింది. త్రాగిన మైకంలో చెరువులో దిగడం వలన ప్రమాదవశాత్తు తన భర్త మరణించినాడని,అతని మరణం పై



ఎవరి పైనాఎలాంటి అనుమానం లేదని మృతుడు శానప్ప భార్య లింగంపల్లి లక్ష్మి ఫిర్యాదు చేయగా ఇట్టి ఫిర్యాదు మేరకు బషీరాబాద్ ఎస్ఐనూమాన్అలీ కేసునమోదు చేయడం జరిగింది అన్నారు.

**రవీందర్ ను అభినందించిన గ్రామస్తులు**

బషీరాబాద్ మండలంలో చెరువు, బావిలో, నదులలో ఎవరైనా మరణించినట్లు అయితే వెంటనే గుర్తుకొచ్చేది మల్కన్ గిరి రవీందర్ గజ ఈతగాడు భయం అనేది లేదు ఎన్ని నీళ్లు ఉన్నా లోపల వెళ్లి శవాలను వెతికి తీసుకురావడమే ఆయన లక్ష్యం, అందుకే రవీందర్ ను ఆ గ్రామస్తులు కాక మండలంలో అందరూ అభినందిస్తూ ఉంటారు.

## ఘనంగా దుర్గామాతకు ప్రత్యేక పూజ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముగులప్ప

**యాలాల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోత**యలాల్ మండలం పరిధిలోని జక్కపల్లి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పరి మొగులప్ప నిర్వహించారు బుధవారం ఉదయం నిర్వహించిన పూజ కార్యక్రమ ంలో తన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులతో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలు పశువులు సంపద పాడిపంటలు చల్లంగా చూడాలని మొక్కుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దుర్గ మాత భజన మండలి భక్తులు పాల్గొన్నారు పూజ అనంతరం తీర్థప్రసాదాలను పంచడం జరిగింది



## గంజాయి, మత్తు పదార్థాల గురించి అవగాహన కార్యక్రమం





**మోమిన్ పేట్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ టీమ్ ఆధ్వర్యంలో, వికారాబాద్, తాండూర్, డీటీఫ్ వికారాబాద్ టీం ల సహకారంతో, మోమిన్ పేట్ మండలం పల్లెగట్టు తాండ, ఇజ్రా చిట్టెంపల్లి తాండ, మర్పల్లి మండలం షాపూర్ తాండ, దామస్తపూర్ తాండ లలో గుడుంబా దాడులు నిర్వహించడం జరిగింది. ఇట్టి దాడులలో ఎటువంటి గుడుంబా మరియు తయారీ పదార్థాలు లభ్యం కాలేదు. తరువాత గంజాయి మరియు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోమిన్పేట్ ఎక్సైజ్ సీఐ సహదేవుడు మాట్లాడుతూ %"గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరం. ఒక వ్యక్తి మాత్రమే కాదు, కుటుంబం మరియు సమాజం మొత్తాన్ని దెబ్బతీసే స్థాయికి మత్తు వ్యసనాలు దారితీస్తాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ Say No to Drugs - Say No to Ganja ' అనే నినాదాన్ని జీవితంలో పాటించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, మత్తు వ్యసనాల నుండి దూరంగా ఉండే మార్గాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించబడింది. చివరిగా సీఐ ప్రజలకు పిలుపునిస్తూ %"ఎవరైనా అక్రమంగా గంజాయి



లేదా మత్తు పదార్థాల రవాణా, విక్రయం గమనించిన వెంటనే ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ లేదా సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. యువత భవిష్యత్తు రక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖపోలీసులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్రాక్టర్ తరలిస్తున్నపట్టుకున్న పోలీసులు

**యాలాల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** యాలల మండల బెన్నూర్ గ్రామ పరిధిలో సమీపంలో ఉన్న కాగ్న నది నుండి అనుమతి లేకుండా ఇసుక తరలింపు చేస్తున్న టాక్టర్ను పట్టుకున్నట్లు యాలల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు బెన్నూరు గ్రామ నుండి ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 34 జి 05 12 గల నంబర్ను ట్రాక్టర్ను పట్టుకున్నట్లు తెలిపారు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను ఎటువంటి అనుమతులు లేవని అన్నారు అగ్గనూర్ గ్రామానికి చెందిన లక్ష్మప్పగా గుర్తించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు



# కొడంగల్ లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు:

## - ప్రత్యేక పూజలలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి









**కొడంగల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ పురపాలిక కేంద్రంలో సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు . మూడవరోజు అన్నపూర్ణాదేవి భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు . దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారికి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు గైకొన్నారు. అనంతరం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డిని సనాతన ధర్మ పరిరక్షణ సమితి కోట్రికే లక్ష్మీనారాయణ గుప్తా మరియు సభ్యులు శాలువా పూలదండతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న వితరణ సేవలో పాల్గొన్నారు. అంతకుముందు బుధవారం అన్నపూర్ణాదేవి అవతారం కావడంతో ఆడపడుచులు ఫలహారం దండాలను తయారు చేసి అమ్మవారికి అలంకరించారు . దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆడపడుచులు అమ్మవారి మంటపం ముందు బతుకమ్మ పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో మాఫీ వెంకట్, అచ్చు కట్ల శ్రీకాంత్ , అమ్మ నాన్న ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తదితర సభ్యులతోపాటు సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు, పుర ప్రముఖులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**కోడంగల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్:** కోడంగల్ లో దేవీ నవరాత్రి వేడుకలు క్షత్రియ యువక్ సమాజ ఆధ్వర్యంలో వెంకటేశ్వర దేవాలయ సమీపంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు, పది రోజులపాటు కొనసాగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికీ ప్రతిరోజు విశేష పూజలు చేస్తున్నారు, బిజెపి రాష్ట్ర నాయకులు నాగు రావ్ నా మాజీ, డిప్యూటీ డిఎంహెచ్ లో రవీంద్ర యాదవ్ లు అమ్మవారిని దర్శించుకు న్నారు,వీరికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరిని ఎస్ ఎస్ కే దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీరంగాపూర్ నర్సింగ్ రావు శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు సూర్తి రూపేష్. ఆనంద్ రంగాపూర్. సోనేష్. శివ ప్రకాష్. లోంటే భాను ప్రకాష్ , అంబాదాస్. నితిష్. అరుణ్. పవన్. రిషికేష్. ప్రేమ్. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



**కొడంగల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్.బీ.గుల్షన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు కోడంగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దర్గాతో పాటు, స్మశాన వాటికలను సమాచారం ఇవ్వకుండా పోలీసు బందోబస్తు మధ్య తొలగించడం జరిగిందన్నారు, ఈ సంఘటనకు కారణమైన మున్సిపల్ కమిషనర్, కడా ప్రత్యేక అధికారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు, తక్షణమే చర్యలు తీసుకోని పక్షంలో పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, కారకులైన వారిపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు, ఈ కార్యక్రమంలో ఎండీ. పేరోజ్ ఖాన్. ఎండీ. సర్తాజ్ హుస్సేన్. షేక్ రోమన్. ఎండీ. ముఖిద్. అజర్. సయ్యద్ ముస్తఫా. షేక్ ఖలీద్. ఎండీ. ఆబీద్. సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర

## - మాలగూడూరు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన
## - కందుకూర్ సి ఐ సీతారాం



**మహేశ్వరం, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)** కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాలగూడూరు గ్రామంలో గ్రామస్తులు అయిన చిలుకల ఆంజనేయులు బండి సత్తయ్య ఆధ్వర్యమంలో కొత్తగా 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూర్ ఇన్స్పెక్టర్ సీతారాం పాల్గొని ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మందితో తో సమానం అని చెప్తూ నేర నియంత్రణ, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల వినియోగం వంటి వాటి పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయురాలు సరిత కు స్వరాష్ట్ర ఆగమనం,

## - ఘనంగా స్వాగతం పలికిన పాఠశాల ఉపాధ్యాయులు.

**ధారూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సరిత జాతీయ విద్యా పరిశోధన కార్యక్రమంలో తోలుబోమ్మలతో వివిధ అంశాలను ఏలా బోధించాలి,విద్యార్థులలో నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీయడానికి,సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విద్యాబోధన జరగాలనే అంశాలపై వికారాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ విద్యా విద్యా పరిశోధన మండలి ఆధ్వర్యంలో 15రోజుల పాటు ఢిల్లీలో శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని నేడు రాష్ట్రానికి విచ్చేస్తున్న శుభసందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి,ఉపాధ్యాయ బృందం మొరంగపల్లి అశోక్, యాదమ్మ,అరుణ,శాంతమ్మ, అరుణ,రాజేష్ హార్దిక శుభాకాంక్షలతో సరిత కు ఘనంగా స్వాగతం పలికారు.




# పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

## - కురుమిద్ద గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి
## - గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా కానుక



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి ) :**కురుమిద్దలోని పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ కానుకగా గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి నూతన వస్త్రాల కొరకు రూ. 15 వేలను బందె కిషన్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బందె మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బందె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కరోనా పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడారు. గ్రామాల్లో బస్తీలు, వీధులు శుభ్రంగా ఉన్నాయంటే అందుకు కారణం కార్మికులేనని అన్నారు. పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు గొట్టే మల్లేశ్ యాదవ్, జంగిలి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.